# కామ్రేడ్స్ చంద్రపుల్లారెడ్డి, రామనర్సయ్యల వర్ధంతి సభలు




కా॥రామనర్సయ్య వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న కా॥ప్రసాదన్న



కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న కా॥గుర్రం విజయకుమార్

**నర్సంపేట, 7-11-19:**

తెలంగాణా రాష్ట్రంలో సిపిఐ(ఎం-ఎల్) నర్సంపేట జోనల్‌కమిటి ఆధ్వర్యంలో కామ్రేడ్ రామనర్సయ్యగారి 43వ వర్ధంతి సభ స్థానిక వాసవి కళ్యాణమండపంలో కామ్రేడ్ బుర్ర ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఐ(ఎం-ఎల్) నాయకులు కామ్రేడ్ గుర్రం విజయకుమార్, ప్రసాదన్న, మోడెం మల్లేష్ తదితరులు అమరుల త్యాగాల వారసత్వాన్ని కొనసాగిస్తామని ప్రతినబూనుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజాప్రదర్శన, కళాకారుల నృత్యాలు, జనంపాటలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి.

**ములుగు, 14-11-19:**

సిపిఐ(ఎం-ఎల్) తెలంగాణా రాష్ట్రకమిటి ఆధ్వర్యంలో భారత విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 35వ వర్ధంతి సభ ములుగులోని పద్మశాలి హాల్లో కామ్రేడ్ ప్రసాదన్న అధ్యక్షతన జరిగింది. భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్వహించిన విశిష్ట పాత్రను, ప్రస్తుత కర్తవ్యాలను సిపిఐ(ఎం-ఎల్) నాయకులు కా॥గుర్రం విజయకుమార్ ఈ సందర్భంగా వివరించారు. కామ్రేడ్ మోడెం మల్లేష్ తదితరులు ఈ సభలో అమరులను స్మరిస్తూ మాట్లాడారు.

**ఆంక్షల మధ్య సాగిన అమరవీరుల సంస్మరణ సభ**

ములుగులో అమరులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సంస్మరణ సభకు సన్నాహాలు, ప్రచారం సాగించిన తర్వాత అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పు పేరుతో పోలీస్ యంత్రాంగం తీసుకొన్న నిర్ణయాల ఫలితంగా సభను అతితక్కువ సమయంలో ముగించాల్సి వచ్చింది.

ooo